నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12





- ఏడాదిలోగా వికారాబాద్‌కు కృష్ణా నీళ్లు అందిస్తాం
- వికారాబాద్ ప్రత్యేక జిల్లాగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- ఎన్కతల, అర్కతలలో భారీగా పరిశ్రమలు ఏర్పాటు
- మర్పల్లి-మోమిన్‌పేట రోడ్డుకు రూ.12 కోట్లిచ్చి పూర్తి చేస్తాం
- జూనియర్, మెడికల్, నర్సింగ్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశాం
- ప్రజలు ఆలోచించి ఓటేయాలి
- వికారాబాద్, మర్పల్లి రోడ్ షోలలో మంత్రి కేటీఆర్
- భారీగా తరలివచ్చిన జనంతో కిక్కిరిసిన రోడ్లు


లోపలి పేజీల్లో..


వికారాబాద్ : రోడ్‌షోకు హాజరైన అశేష జనం



వికారాబాద్ పట్టణంలో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్

# వికారాబాద్ అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లయింది

## ప్రగతిని బేరీజు వేసుకొని ఓటేయండి
## మెతుకు ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించి.. అభివృద్ధిని ప్రోత్సహించండి

ఎన్నికలంటే ఆగం కాకుండా ఆలోచించి ఓటేయాలని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణం, మర్పల్లిలలో బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు మద్దతుగా మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తూ వికారాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీతోపాటు డిగ్రీ, మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎన్కతల, అర్కతలలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. మర్పల్లి-మోమిన్‌పేట రోడ్డును రూ.12 కోట్లతో వేస్తామన్నారు. 2014కు ముందు వికారాబాద్ ఎట్లుండే, ఇప్పుడెట్లుందో ప్రజలు బేరీజు వేసుకొని ఓటేయాలన్నారు. మరింత ప్రగతి జరుగాలంటే మెతుకు ఆనంద్‌ను గెలిపించుకోవాలన్నారు.

-వికారాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)




మర్పల్లి : రోడ్‌షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం